సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 30 । మే । 2024 । పేజీలు : 8

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ



2 లో



# రైతులకు భారంగా మారిన వరి కోతలు

భారీ వర్షంతో బురదమయమైన పంట పొలాలు

చైన్ యంత్రాలతో కొనసాగుతున్న వరి కోతలు

ఒక్కో గంటకు 3,500 కిరాయి చెల్లిస్తున్న రైతులు

అదనం భారంతో రైతుల అవస్థలు

గణపురం మే 29 మేజర్ న్యూస్ సూర్య: గతవారం కురిసిన భారీ వర్షాలతో రైతులకు వరి కోతలు భారంగా మారాయి. పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచి బురదమయం కావడంతో టైర్లతో కూడిన వరి కోత యంత్రాలు పనిచేయకపోవడంతో అదనపు చార్జీలు చెల్లించి చైన్ వరి కోత యంత్రాలతో కోతలు కోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. టైర్ల యంత్రంతో వరి కోతలు కోస్తే గంటకు 2, వేలు కాగా చైన్ యంత్రాలతో కోయడం వల్ల ప్రతి గంటకు అదనంగా 1500 చెల్లించాల్సి రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం తరలింపు కూడా ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.వెయ్యి చెల్లించాల్సి మిగతా 2లో..



# ఏసుప్రభు దీవెనలు రాష్ట్ర ప్రజల మీద ఉండాలి

## నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క

ములుగు, సూర్య ప్రతినిధి మే 29 (మేజర్ న్యూస్): ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామములో నిర్మించిన నూతన చర్చి ప్రారంభోత్సవం కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ యేసుప్రభు యొక్క ఆశీస్సులు దీవెనలు రాష్ట్ర ప్రజలకు ఉండాలని కొంత మంది కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తున్నారు ఎవ్వరి విశ్వాసాలు నమ్మకాలు వారివి అని ప్రతి ఒక్కరూ సోదరభావం తో ఉండాలి అని మంత్రి సీతక్క అన్నారు. ఎన్నికల

మిగతా 2లో..

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

8 లో




8 లో

## పోలీస్ ప్రతిష్టను దిగ జారిస్తే సహించేది లేదు

నకిలీ విత్తనాల నియంత్రణ కై పోలీసులు బాధ్యతాయుతంగా పని చేయాలి

సరైన న్యాయం జరగని పక్షంలో 8712685070 వాట్సప్ నెంబర్‌కు ఫిర్యాదులను పోస్ట్ చేయండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## ఎక్సైజ్ అధికారుల వేధింపులు భరించలేక భీముడు ఆత్మహత్యాయత్నం



6 లో

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి



తాడ్వాయి మే 29 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సిద్దబోయిన రానా రమేష్ నానమ్మ లక్ష్మీ (104) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జంగా సాయి రెడ్డి (80)అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రీ సీతక్క చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, మండల అధ్యక్షులు జాలపూ అనంత రెడ్డీ , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వెంకట్రం రెడ్డీ, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు. మే 29 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ నుండి వరంగల్ భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సీ.ఎం. రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నానని అన్నారు. ప్రజలందరి పక్షాన ప్రత్యేక పూజలు చేసినాను అని అన్నారు.

## రైతులకు భారంగా మారిన వరి కోతలు

మొదటి పేజీ తరువాయి..

వస్తుంది ఈనెల మొదటి వారం నుండి మూడు భారీ వర్షాలు పడడంతో చేతికందే దశలో వరి పంటలు నేలవాలయి. కొన్ని పంట పొలాల్లో మొలకలు కూడా రావడంతో రైతులు భారీ నష్టం చవిచూశారు. టైర్ల యంత్రాలు నడవకపోవడంతో మళ్లీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో రైతులు అప్రమత్తమై చైన్ యంత్రాలకు అదనపు ఖర్చు అయినప్పటికీ భరిస్తూ కోతలు కోయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా ధాన్యం నిలువ చేసేందుకు స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో హడావుడిగా వరి కోతలు కొనసాగుతున్నాయి. ఈ వ్యవసాయ సీజన్ వరి రైతులకు కలిసి రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి కూడా వస్తుందో రాదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి బాట

## పాఠశాలల మరమ్మత్తుల పరిశీలన

భూపాలపల్లి రూరల్ మే 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని ప్రాధమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి గ్రామీణ ప్రాంతాల్లో 22 పాఠశాలల్లో 160.29 లక్షల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పన పనులను చేపట్టినట్లు తెలిపారు. పెద్దాపూర్ లో 12.25 లక్షల, నేరేడుపల్లి లో 15.27 లక్షలు వజినేపల్లి 4.87 లక్షలు, రాంపూర్ లో 6 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులు పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పనకు నిధులు వెచ్చించి ప్రభుత్వ బడులలో మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభం నాటికి ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా సంపూర్ణంగా పూర్తి చేసి ఆహ్లాదకరంగా తయారు చేయాలని అన్నారు. బడులు బాగుచేసుకోవడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి





చేయాలన్నారు. విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, విద్యార్థులు భోజనం తదుపరి చేతులు కడుక్కోవడానికి హ్యాండ్ వాష్ ప్లాట్ ఫారం ఉండాలని పేర్కొన్నారు. మనమే విద్యార్థులమైతే ఎలాంటి సౌకర్యాలు ఉంటే బావుంటుందని కోరుకుంటామో అదే స్థాయిలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం, కనీస సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించాలని ఆయన సూచించారు. ఖర్చుకు వెనకాడకుండా జిల్లాలో మరమ్మత్తులు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అంధించేందు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు చురుకుగా జరుగుతున్నాయని అన్నారు. పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు.పూర్తి అయిన పనులకు ఎలాంటి జాప్యం లేకుండా బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి రాజ్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ సురేష్ కుమార్, ఎంపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఏసుప్రభు దీవెనలు రాష్ట్ర ప్రజల మీద ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

కోడ్ కారణంగా కొన్ని అభివృద్ధి పనులు చేయలేక పోయామని చర్చి నిర్మాణం కోసం త్వరలోనే నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 29, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని కాకతీయ విశ్వ విద్యాలయానికి వైస్ చాన్సిలర్‌గా నియమితు లైన ప్రభుత్వ కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అధికారి వాకాటి కరుణ బుధవారం సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన వాకాటి కరుణకు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభం, వేదస్వస్తి, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా అది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనం





తరం అమ్మ వారికి ప్రదక్షిణ చేసి అనంతరం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో వాకాటి కరుణకు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు , యెల్లంభట్ల సురేష్ శర్మ , వేద పండితులు పార్నంది వంశీకృష్ణ, దత్తసాహిత్ శర్మ, సంతోష్ శర్మలు మహదాశీర్వచనం జరిపి అమ్మవారి శేష వస్త్రములు, ప్రసాదములు అందచేశారు.

# విత్తనాల కొనుగోలు పై రైతులు జాగ్రత్త పాటించాలి



## ఏఈఓ చెక్కిళ్ళ శ్వేత

మరిపెడ,మే 29,మేజర్ న్యూస్(సూర్య):రైతులు విత్తనాలు కొనుగోలుపై జాగ్రత్తలు పాటించాలని,వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని వీరారం ఏఈఓ చెక్కిళ్ళ శ్వేత సూచించారు.బుధవారం వీరారం,ఉల్లేపల్లి,భూక్య తండా గ్రామాలలో పర్యటించి విత్తనాలను కొనుగోలలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం పంటలు సాగు అవసరమైన విత్తనాలు కొనుగోలు దేశంలో సరైన అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో జరిగే పంట నష్టాలు తగిన పరిహారం పొందొచ్చు అన్నారు గ్రామాలలో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విత్తన దారులు నుంచి విత్తనాలు విక్రయించవద్దని,బిజీ-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్ టి పత్తి విత్తనాలను జిఈఏసి అనుమతి లేనందున ఈ రకమిత్తనాలను కొనుగోలు చేయడం అమ్మడం సాగు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు.లూజుగా ఉన్న సంచలనం పగిలిన ప్యాకెట్లను డబ్బాలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితిలో కొనరాదని కొనుగోలు చేసినచో భారీ నష్టాన పడతారన్నారు.విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణ యజమాన్య దారుడు నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకొని భద్రపరచుకోవాలన్నారు. విక్రయించిన విత్తనాల ప్యాకెట్ బిల్లులను వంటకాలు పూర్తి వరకు భద్రపరచుకోవాలని తద్వారా జన్యు స్వేచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువ అయినప్పుడు యజమాన్యం నుంచి తగిన పరిహారం కోరే హక్కు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జర్పుల లక్ష్మణ్ నాయక్,భుక్య జామ్లు నాయక్, మాలోత్ శక్రు నాయక్,హరి నాయక్,కిషన్ నాయక్,సిరి నాయక్,తేజావత్ నాను నాయక్,భద్రు నాయక్,వెంకన్న నాయక్,రామన్న నాయక్, లక్పతి నాయక్,రమేష్ నాయక్,శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

### పలు షాపుల్లో రికార్డులు భద్రపరచనందుకు ఆగ్రహం వ్యక్తం

### సీజనల్ విత్తనాల గురించి అవగాహన కల్పించాలని హితవు



బయ్యారం మే 29 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు పలు విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు చేశారు.వానకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు బయ్యారం మండలంలో బయ్యారం మరియు కొత్తపేట గ్రామాల్లో డివిజనల్ ఏ డి ఏ మహబూబాబాద్ ముప్పిడి శ్రీ లక్ష్మీ నారాయణ, ఆకస్మికంగా విత్తన షాపులను తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో భాగంగా ధరల పట్టిక ,స్టాక్ బోర్డ్ ,స్టాగ్ రిజిస్టర్ క్యాష్ బిల్ మరియు ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ అన్నిటిని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం బయ్యారం, మదిన ట్రేడర్స్ మరియు బిస్మిల్లా ట్రేడర్స్ షాపులలో వెరిఫై చేశారు. అనంతరం, షాపులలో రైతు వారి వివరాల రిజిస్టర్ మైంటైన్ చేయనందున షాపు యజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ కమిషనర్ కొత్తగా రైతు వారి వివరాల రిజిస్టర్ ప్రవేశపెట్టడం జరిగినది, అందువలన విత్తన షాప్ యజమాలు ఏడీఏ రెండు రోజులే సమయం ఇచ్చినందువల్ల రాబోయే రెండో రోజుల్లో రిజిస్టర్ తెచ్చుకొని పకడ్బందీగా రోజువారి విధిగా మెయింటైన్ చేయాలని చెప్పడం జరిగింది. ఈ తనిఖీల్లో ఏడీఏ,వెంట బయ్యారం మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజీ పాల్గొన్నారు.



### రైతులకు అందుబాటులో

## జీలుగ విత్తనాలు

### వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్

తాడ్వాయి మే 29 (సూర్య మేజర్ న్యూస్): రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని పి ఏ సి యస్ సొసైటీ కార్యాలయంలో జీలుగా విత్తనాలను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంటల కాలానికి రైతులకు సరిపడా జీలుగ విత్తనాలు సొసైటీలో అందుబాటులో ఉన్నాయని 60 శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందని ఇందుకుగాను జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసే రైతులు డీలర్ వద్ద రసీదులు తీసుకోవాలని జాగ్రత్తలు పాటించాలని లైసెన్సు పొందిన షాపుల వద్దనే కొనుగోలు చేయాలని గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో స్వాతి, ఏఈఓ రవికుమార్, సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్రబాబుని డిప్యూటేషన్ మీద తీసుకోవడం సరికాదు

### డిటిఎఫ్ మండల అధ్యక్షుడుమండల రాజు



నెల్లికుదురు మే 29 మేజర్ న్యూస్(సూర్య): జూనియర్ అసిస్టెంట్ నాగేంద్రబాబు ని డిప్యూటేషన్ మీద తీసుకోవడం సరికాదనిడిటి ఎఫ్ మండల అధ్యక్షులుమండల రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నాగేంద్ర బాబు డిప్యూటేషన్ ని వ్యతిరేకిస్తూవిలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని గౌట్ హైస్కూల్లో జూనియర్ అసిస్టెంట్ గాకాంప్లెక్స్ లోనిఅన్ని రకాల అర్హత ఉన్నగణేష్ నిఎటువంటి ఉత్తర్వులు లేకుండా డిఇఓ ఆఫీస్ కి మార్చిమూడు సంవత్సరాలుగా డీఈఓ ఆఫీస్ లో పనిచేస్తున్న నాగేంద్రబాబుకిడిప్యూటేషన్ మీద తీసుకోవడం వల్లహై స్కూల్ లోనే ఉపాధ్యాయులమెడికల్, సప్లిమెంటరీ అందరిబిల్లులు,ఐదు ఆరు నెలల నుండి పెండింగ్లో ఉన్న బిల్లులుచేయించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నాగేంద్రబాబుని హై స్కూల్ కి మార్చడం వల్లపాఠశాలకు ఉపాధ్యాయులకు ఎటువంటి ఉపయోగం లేదని తిరిగి గణేష్ నిగౌట్ హైస్కూల్ కి పంపాలనిడీఈవో ని కోరారు. కార్యక్రమంలోడిటిఎఫ్ ప్రధానకార్యదర్శి భువనగిరి కుమారస్వామి ,జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్లయాదగిరి తదితరులు ఉన్నారు.

## మన ఆపద్భాందవులు ఫౌండేషన్ చేయూత



గీసుగొండ మే29 మేజర్ న్యూస్ (సూర్య): మండలం, మనుగొండ గ్రామానికి చెందిన చాపర్తి కుమారస్వామి అనే నిరుపేదవ్యక్తి ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, రెండు సార్లు ఆర్థోపెడిక్ సర్జరీ జరిగి,వైద్య చికిత్సకు, కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతుండగా. విషయం తెలుసుకున్న గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ మానవత్వంతో స్పందించి గతంలో పదివేల రూపాయలు ఆర్థికసాయం అందచేశారు. బాధితుల దయనీయస్థితిని బట్టి,వారికి మన ఆపద్భాందవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రతినిధి కర్ణకంటి రాంమూర్తి వారికి 25కేజీల సన్నబియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీచేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రూపిక



చెన్నారావుపేట మే 29 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలోని మాధవనగర్ కాలనిలో బరిగల శ్రీను-జ్యోతి దంపతుల కూతుర్ల నూతన వస్త్ర పుష్ప అలంకరణ మహోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాదె అశోక్, సొరపు సాంబరాజు, మంచాల గణేష్, చాట్రాగడ్డ శ్యామ్ కిరణ్, శ్రీనివాస్, సుమన్, సచిన్, పోతారాజు, దిలీప్, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జన్మోత్సవానికి పంచముఖ ముస్తాబు

**జూన్1న హనుమాన్ జన్మోత్సవం**

**దక్షిణభారత దేశంలోనే రెండవ స్థానంగల ఆలయం**

**ఇరుముడి,మాల విరమణకు భారీ సంఖ్యలో తరలిరానున్న దీక్షాపరులు**

**ఉదయం నుండే స్వామివారికి అభిషేకాలు**

**ఆలయ చైర్మెన్ సీతా ఆనంద్ సా బ్రదర్స్**





గీసుగొండ మే30 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి కొనాయమాకుల గ్రామం వద్ద ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు వైభవంగా జరగనున్నట్లు ఆలయ చైర్మెన్ సీతా ఆనంద్ సా బ్రదర్స్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్1న జరగనున్న శ్రీ హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా ఉదయం 3గంటలకు సుప్రభాత సేవ,4గంటలకు స్వామివారికి నవరసాభిషేకం,5 గంటలకు హనుమాన్ దీక్షల విరమణలు ప్రారంభం అవుతాయని, 6గంటలకు అర్చనలు,7:30 నిమిషాలకు ప్రతి నిత్యం వైశాఖ మాసం 41 రోజుల హోమం నిర్వహిస్తూ హనుమాన్ జన్మో త్సవం పూర్ణాహుతి నిర్వహించడం జరుగుతుందని మహాదాశీర్వచనము, మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. శ్రీహనుమాన్ జన్మో త్సవం రోజు ప్రత్యేక అభిషేకం చేయించుకునే భక్తులు ఒకరోజు ముందుగా దేవాలయంలో సంప్రదించాలని వారు కోరారు.పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు,మాలవిరమణకు వచ్చే స్వాములకు ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపుడి అయ్యప్ప శర్మ ఆధ్వర్యంలో మాల విరామణలు,పూజలు జరగుతాయని, ఆలయానికి వచ్చే హనుమాన్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మెన్ సీతా ఆనంద్ సా బ్రదర్స్ తెలిపారు.



### ఆలయ ప్రాముఖ్యత..

### గీసుగొండ మండలం కొనాయమాకుల వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలోని

సమీపంలో1992 సంవత్సరంలో సీతా లక్ష్మణ్ సా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించారు.హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లో ప్రతిష్టించిన బుద్ధ విగ్రహానికి రూపకల్పన చేసిన శిల్పి గణపతి స్థిపతి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మలిచారు.2007 సంవత్సరం నుండి సీతాలక్ష్మన్ సా కుమారులు సీతా ఆనంద్ సా బ్రదర్స్ ఆలయ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు.కాగా ఆంజనేయస్వామికి ఉన్న ఐదు తలల్లోతూర్పు కపిముఖం ,దక్షిణం నరసింహ, పశ్చిమాన గరుడ,ఉత్తరాన వరాహ,పై భాగాన హయగ్రీవ ముఖాలు మనకు దర్శనమిస్తాయి.

స్వామికి ఉన్న పది చేతుల్లో ఒక్కో చేతిలో సర్పం, నాగలి, గద, కలశం, ఖడ్గం,డాలు, సంజీవనిపర్వతం, ముష్టితాము దావృక్షం,కపాళదండం, నాగబంధం ఉన్నాయి.



## నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి



కాటారం, మే 29, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన హెచ్ పి పెట్రోల్ బంక్ ను భూపాల్ పల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ బంక్ యజమాన్యం వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను అందించాలన్నారు. నమ్మకంతోనే వ్యాపారం నిలబడుతుందని తద్వారా తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల జక్కిరెడ్డి, మల్లారెడ్డి, లచ్చిరెడ్డి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

**ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి అశోక్ కుమార్**

నర్సింహులపేట ,మే29 సూర్య మేజర్ న్యూస్: నిరంతర విద్యుత్ ను అందించడమే ఎన్పీడీసీఎల్ లక్ష్యమని డైరెక్టర్ హెచ్ ఆర్ డి అశోక్ కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని పెద్ద నాగారం 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర విద్యుత్ ను అందిస్తూ వచ్చే వానాకాలం సీజన్ లో అవసరమైన చోట ఏబీ స్విచ్ లు పెట్టాలని సిబ్బందికి సూచించారు.ఈదురు గాలులు,తుఫాన్ లు వచ్చినప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని తెలిపారు.వ్యవసాయానికి కోతలు లేని నిరంతర విద్యుత్ అందిస్తామన్నారు.వంద శాతం రెవిన్యూ వసూలు చేయాలని ఆయన సూచంచారు.ఈ కార్యక్రమంలో ఏస్ఈ నరేష్,డిఈ మధుసూదన్, ఏడీఈలు పాపి రెడ్డి,లోకనాద్ రెడ్డి,ఏఈలు పాండు నాయక్,అజయ్,ప్రవీణ్,సబ్ ఇంజనీర్లు తదితరులుపాల్గొన్నారు.

## గోమాతకు హనుమాన్ భక్తుల పూజలు

చిట్యాల, మే 29 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో హనుమాన్ భక్తులు గ్రామ దేవతల వద్ద గోమాతను బుధవారం వివిధ అలంకరణలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు గోమాతను పూజించి పండ్లు, నైవేద్యం, ఆహారం అందించారు. గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని గోమాత చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు నేపాలి వేణు సింగ్, బుర్ర చక్రపాణి, తాటిపెల్లి శ్రీనివాస్, జెట్టి అశోక్, గువ్వల రాజ్ కుమార్, గోల్కొండ సతీష్, బుర్ర తిరుపతి, బుర్ర రాజు కుమార్, టేకు రవి, వల్లాల ప్రవీణ్, బండి సురేష్ ,జెట్టి రాము, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలతో రైతుల గోస

వెంకటాపురం నూగూరు మే 29 మేజర్ న్యూస్ సూర్య: వానాకాలం రానుండటంతో వ్యవసాయ సాగు మొదలవుతున్న దృష్ట్యా రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలి. నకిలీ విత్తనాలు కొనుగోలు చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పత్తి, మిర్చి, పలు రకాల కూరగాయలు పండించే రైతులు సాగుకు ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నాణ్యమైన కంపెనీ విత్తనాలనే ఎంచుకోవాలి. లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు. తక్కువ ధరకు వస్తున్నాయని బ్రోకర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దు. ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుంచి విత్తనాలు కొనుగోలు చేస్తే అన్నివిధాల మంచిది.ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు.. వ్యవసాయశాఖ అధికారుల నుంచి సలహాలు తీసుకోవాలి. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి వ్యవసాయ శాఖకు, పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలి. మండలంలో రైతులు ఇప్పటికీ పెట్టుబడులు, విత్తనాల కోసం వ్యాపారులను ఆశ్రయించాల్సినపరిస్థితి నెలకొంది. ముంద స్తుగా రైతులు విత్తనాలను దుకాణదారుల వద్ద అప్పుపై తీసుకుంటున్నారు. ఈ కారణంగా చాలామంది విత్తనాలు కొనే సమయంలో దుకాణదారుల నుంచి రశీదును అడిగి తీసుకోవడం లేదు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు నకిలీ లేదా నాసిరకం విత్తనాలను రైతులకు అమ్మడం, అధిక ధరను వసూలు చేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా వ్యాపారులు రైతుల పేరిట రశీదులు తయారు చేస్తున్నారు. రశీదులపై రైతుల సంతకాలు ఉండటం లేదు.




### రశీదు రైతుకు రక్ష

ఆరుగాలం శ్రమించే రైతన్న విత్తనాలు కొనే సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే సిరులు పండించుకోవచ్చు. లేనిపక్షంలో పెట్టుబడులు నష్టపోయి కుటుంబం రోడ్డున పడాల్సి వస్తుంది. విత్తనాలు కొనేటప్పుడు వ్యాపారి నుంచి పక్కా రశచు తీసుకుని దాన్ని ఆ వ్యవసాయ సీజన్ చివరివరకు భద్రపరుచుకుంటే మేలు. విత్తనాలు అమ్మే అధీకృత లైసెన్సులున్న డీలర్లు, చిల్లర వ్యాపారుల నుంచి మాత్రమే రైతులు విత్తనాలను కొనాలి.గ్రామాల్లోని చిన్నచిన్న దుకాణాల్లో విత్తనమప్యాకెట్లు అమ్ముతున్న కొందరికి లైసెన్సులులేవు. అలాంటి వ్యాపారుల వద్ద కొంటే నష్ట పరిహారం రాదు. విత్తనాలు నాటిన తరువాత పంట సాగు కాలంలో అవి నకిలీ విత్తనాలని తేలితే.. వెంటనే తమ వద్ద ఉన్న రశీదు ఆధారంగా వ్యవసాయాధికారికి సదరు వ్యాపారిపై ఫిర్యాదు చేయాలి. అప్పుడే వ్యాపారి, తయారీ కంపెనీ నుంచి పరిహారం ఇప్పించి, అవసరమైతే వారినిజైలుకు పంపడానికి ఆస్కారం ఉంటుంది. ప్రతి విత్తన ప్యాకెట్ లేదా 30 కిలోల బస్తాపై విత్తనాలకు సంబంధించిన సమస్త వివరాలు వ్యాపారులు ముద్రించాలి. ఆవిత్తనాలనే రైతులు కొనాలి.అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలిరైతులు నకిలీ విత్తనాలు కొని నష్టపోకముందే అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులతో మండల, సర్కిల్, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి. నకిలీ విత్తనాలను విక్రయించడానికి ముందుగానే గుర్తించాలి. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా జిల్లా యంత్రాంగం రైతులకు అండగా ఉండాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామాల్లో రైతులకు, సమన్వయ సమితిలకు, రైతు సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ, పోలీ అధికారుల ఫోన్ నంబర్ల తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. అన్ని పోలీసు అధికారుల ఫోన్ నంబర్ల తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో రైతులకు తగిన సహకారం అందించాలి.

### రైతులు పరిశీలించాల్సిన అంశాలు

విత్తనాలు ఎక్కడ ఉత్పత్తి చేశారు. ఎక్కడ శుద్ధి చేశారనేది ప్యాకెట్ లేదా విత్తన సంచిపై ఉందో లేదో చూడాలి. జన్యు స్వచ్ఛత, మొలకశాతం, విత్తనాల వాడుక గడువుతేదీ గుర్తించాలి. ధర, కంపెనీ పేరు, బ్రాండు వివరాలు, విత్తనాల రకం తెలుసుకోవాలి. సంకరజాతి తదితర వివరాలు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించాలి. విత్తన తయారీ కంపెనీ పేరు, చిరునామా, ఫోన్ నంబరు సరిచూడాలి. ఇవన్నీ క్యూఆర్ కోడ్ రూపంలో ముద్రించి ఉంటాయి. రైతు తన స్వచ్ఛత, మొలకశాతం, విత్తనాల వాడుక గడువుతేదీ గుర్తించాలి. ధర, కంపెనీ పేరు, సెల్ఫోన్తో ఆ కోడ్ను స్కాన్ చేస్తే అందులోని వివరాలన్నీ ఫోన్లో కనిపిస్తాయి. రైతులు నకిలీ, నాసిరకం విత్తనాలమ్మే వ్యాపారుల ఉచ్చులో చిక్కుకోకుండా, సమగ్ర వివరాలు పరిశీలించి సంతృప్తి చెందాకనే విత్తనాలు కొనుగోలు చేయాలి.



## ఆపద అనగానే ప్రతి ఒక్కరు స్పందించి ఆర్థిక సహాయం అందజేత



నర్సింహులపేట మే 29సూర్య మేజర్ న్యూస్. ఆపద అనగానే ప్రతి ఒక్కరు స్పందించి ఆర్థిక సాయం అందజేత. మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన పిరునాకి ధర్మయ్య చిన్న కుమారుడు నిరంజన్ గత 20 రోజుల నుండి అనారోగ్య పరిస్థితి బాగా లేనందున మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకుని మానవత దృక్పథంతో అతనికి సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో అతని కుటుంబ ఆర్థిక ఇబ్బంది పడుతుందని తెలవగానే మా వంతు సహాయంగా తన ఆరోగ్యం కుదుటపడాలని 7440 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర్గుల అశోక్, చింతమల్ల యాకన్న, బేతమల్ల రవి, బేతమల్ల రమేష్, ఏర్పుల వెంకన్న, జగటి వెంకటేష్, బేతమల్ల ఉప్ప లయ్య, పిరినాకి వెంకన్న, బేతమల్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకం కొరకు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలి

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

పరకాల రూరల్ మే 29 మేజర్ న్యూస్: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న సన్న కారు రైతులకు హార్టికల్చర్ పంటలు మంజూరు కొరకు రైతులకు అవగాహన కల్పించి ప్రతి పాదనలు సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.బుధవారం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్లతో జరిగిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ పరకాల మండలానికి 70 ఎకరాలు మంజూరు కు సిద్ధంగా ఉందని పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్ అస్టెంట్లు వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో గ్రామంలో సన్న చిన్న కారు రైతులకు అవగాహన కల్పించి రెండు మూడు రోజుల్లో ప్రతిపాదనలు సిద్ధం





చేసి మండల పరిషత్ కార్యాలయం లో అందజేయాలని ఆదేశించారు. ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులుచిన్న సన్న కారు రైతు సర్టిఫికేట్, ఆధార్ కార్డు జాబ్ కార్డు, సెల్ ఫోన్ నెంబర్, పట్టా దారు పాస్ బుక్ జిరాక్స్ కాపీలు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు తో పాటు అందజేయాలని అన్నారు. ఇట్టి పండ్లతోటల పెంపకమునకు గాను రైతులకు రెండు సంవత్సరముల వరకు ఉపాధి హామీ ద్వారా మెయింటెనెన్స్ చార్జీలు మరియు మొక్కలు ఖర్చు, గుంతలు తీయుటకు కూలీల ఖర్చు ఉపాధి హామీ ద్వారా చెల్లించడం జరుగుతుందని మండల పరిధిలోని సన్న చిన్న కారు రైతులు ఈ సదావకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ ఏపిఓ ఇందిర పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ అధికారుల వేధింపులు భరించలేక భీముడు ఆత్మహత్యాయత్నం



తొర్రూర్ మే 29 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండల పరిధిలోని కొమ్మన పల్లి శివార్ కపుర్య తండా కు చెందిన భీముడు అనే వ్యక్తి 9 సంవత్సరాల క్రితం నమోదైన ఎక్సైజ్ కేసు ను ఇప్పుడు వెలికి తీసి 50,000 లంచం డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ అధికారులు భౌతిక దాడులు వేధింపులు చేస్తున్నారని బేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. తొర్రూర్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించినారు. భీముడు తరపు బంధువులు తండావాసులు తొర్రూర్ ఎక్సైజ్ పోలీస్ ఆఫీస్ ఎదుట ధర్నాకు దిగినారు. ఎక్సైజ్ ఆఫీసర్లు అందుబాటులో లేరు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు వాహనాలకు ఎక్సైజ్ శాఖ వేలం

కాటారం, మే 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం డివిజన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుకున్న ఆరు ద్విచక్ర వాహనాలను గురువారం వేలం వెయ్యనున్నట్లు ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనదరిచిన వారు గురువారం ఉదయం 9 గంటలకు ఎక్సైజ్ కార్యాలయం పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు.

## కొత్తకొండ దేవస్థానం భూముల కౌలు వేలం



భీమదేవరపల్లి మే 29 మేజర్ న్యూస్ : కొత్తకొండ దేవస్థానం నిర్వహించిన భూముల సాగువేలంకు 19.6.2024 నుండి 18.6. 2025 వరకు వ్యవసాయ భూములు సాగు చేసుకును హక్కు వేలములలో సర్వే నంబర్ 28 29 విస్తీర్ణం లో 4-36 గుంటలు రూ.15000 లకు ముప్పు వెంకటయ్య చంటయ్యపల్లి, సర్వేనెంబర్ 97 విస్తీర్ణం 2-03 గుంటలకు రూ.7400 మంగ రవీందర్ చంటయ్యపల్లి, సర్వే నంబర్ 95 విస్తీర్ణం 1-17 గుంట లకు రూ.6000 లకు గుర్రాల భాస్కర్ రెడ్డి చంటయ్యపల్లి , సర్వే నంబర్ 12/2 విస్తీర్ణం 1-00 లకు రూ.6000 లకు చెంగల కొమురయ్య కొత్తకొండ, సర్వే నంబర్ 39 విస్తీర్ణం 1- 26 రూ 5000 లకు జినికిరి సదానందం కొత్తకొండ, సర్వే నంబర్ 40 విస్తీర్ణం 1-01 రూ. 3200 లకు కొత్త రవీందర్ రెడ్డి కొప్పూరు హెచ్చు పాట పాడి భూములు కౌలు చేసుకోను హక్కు పొందినారు. దేవస్థాన షాపింగ్ కాంప్లెక్స్ నందు గల షాప్ నెంబర్ 2 మరియు 3 షాపులకు నిర్వహించిన బహిరంగ వేలములలో మూడవ షాపునకు గూగులోతు లక్ష్మణ్ నాయక్ కొత్తకొండ రూ. 3000 లకు హెచ్చు పాట పాడి లైసెన్స్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జి సంజీవరెడ్డి ఆలయ ఈవో కిషన్ రావు, పిడిశెట్టి కనకయ్య, పూదరి రవి రమణారెడ్డి, ఓదెలు లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



కాటారం, మే 29, మేజర్ సూర్య న్యూస్: అన్నదాతలకు ఎవరైనా వ్యాపారులు కల్తీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని విత్తన, పురుగు మందుల, ఎరువుల వ్యాపారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన బ్లాక్ మార్కెట్ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కల్తి విత్తనాల విక్రయంలో చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని విషయాని వ్యాపారం గుర్తుంచుకోవాలన్నారు. వ్యాపారులు నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఆర్కె శ్రీనివాసరాజ్ మాట్లాడుతూ కంపెనీ ద్వారా సరిగా పత్రాలు కలిగిన విత్తనాలనే రైతులకు విక్రయించాలని సూచించారు. రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని తెలిపారు. ఎస్ ఐ అభినవ్ మాట్లాడుతూ నకిలి విత్తనాల విషయంలో రైతుల అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులకు ఇబ్బంది ఉంటే డయల్ 100కు పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఐదు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ కుషానొ.హ కరాటే పోటీలలో బంగారు వెండి పథకాలు సాధించిన తొర్రూర్ విద్యార్థి మాస్టర్

తొర్రూర్ మే 29 మేజర్ న్యూస్ (సూర్య) : మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కుశానో- హ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మన తోరూర్ కు చెందిన,శ్రీధర్ కరాటే అకాడమీ విద్యార్థి గాధ గాని. శివతేజ మరియు కరాటే మాస్టర్ సోమ .శ్రీధర్, పోటీలలో పాల్గొని విజయకేతనం ఎగరవేసి బంగారు మరియు వెండి పథకాల పంట పండించి ఈరోజు భారత్ చేరుకోవడం జరిగింది. ఈనెల 26న జరిగిన,అంతర్జాతీయ కరాటే పోటీలలో గాదగాని .శివతేజ అండర్ టెన్ ఇయర్స్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ ఈవెంట్లో కటాస్ కేటగిరి లో ఫైనల్ రౌండ్ లో శ్రీలంకకు చెందిన ప్లేయర్ ను ఓడించి బంగారు పతకం సాధించాడు. స్పారింగ్ విభాగంలో ఐదు రౌండ్లలో గెలిచి ఫైనల్స్ లో జపాన్ కు చెందిన ప్లేయర్ తో పోటీపడి రన్నరప్ గా నిలిచి వెండి పతంకం సాధించాడు. అలాగే బ్లాక్ బెల్ట్ అబౌ 30 ఇయర్స్ సీనియర్స్ కేటగిరిలో కటాస్ భాగంలో కరాటే మాస్టర్ శ్రీధర్ పాల్గొని ఫైనల్ గ్రౌండ్లో మలేషియా కు చెందిన ప్లేయర్ తో రన్నరప్ గా నిలిచి వెండి పధకం సాధించాడం జరిగింది.ఈ పోటీలలో తొమ్మిది దేశాల నుండి 260 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొని విజయం సాధించినందుకు కరాటే మాస్టర్ సోమ శ్రీధర్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి అలాగే తనకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ కు ఈ విజయం అంకితం అని శివతేజ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## మంత్రి సీతక్క హామీతో ధర్నాను విరమించిన పూజారులు



తాడ్వాయి మే 29మేజర్ న్యూస్ సూర్య: మేడారంలో సమ్మక్క సారలమ్మ ప్రధాన ద్వారం పక్కన ధర్నా, నిరసన కార్యక్రమాలు బుధవారం పూజారులు చేపడుతున్నాడంతో విషయం తెలుసుకున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిరసన తెలుపుతున్న పూజార్ల శిబిరం వద్దకు వెళ్లడంతో పూజారులు తమ సమస్యలను మంత్రికి వివరించారు. పూజారులకు సంబంధించిన వరంగల్ సెంటర్ జైల్ సమీపంలో ఉన్న ధార్మిక భవానము సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి వారం రోజులలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.మంత్రి హామీ ఇవ్వడంతో ధర్నాను పూజారులు విరమించుకున్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులకు విత్తనాలు అందజేయాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు వ్యవసాయ అధికారి సుధాకర్



మల్హార్, 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే మండల రైతుల కు విత్తనాలు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. మంగళ వారం రోజున కొయ్యూర్ వ్యవసాయ అధికారి ప్రాంగణంలో విత్తన డీలర్లతో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.వర్షాకాలం ప్రారంభం అవుతున్న తరుణంలో విత్తన దుకాణదారులు జాగ్రత్త వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని వారికి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు.

### గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు

# పకడ్బందీ చర్యలు తీసుకోవాలి




### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 29 , మేజర్ న్యూస్: గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో గంజాయి, ఇతర మత్తు మందు పదార్థాల నియంత్రణ పై పోలీస్, నార్కోటిక్స్, విద్య, తదితర శాఖల అధికారులతో నెలవారి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు మందు పదార్థాల నియంత్రణకు తీసుకున్న చర్యలు, రానున్న రోజుల్లో ఎలాంటి కార్యాచరణ చేపట్టనున్నారనే వివరాలను పోలీస్, నార్కోటిక్స్ తదితర శాఖల అధికారులు వివరించారు. ఆయా శాఖలు చేపట్టే చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల బారిన ఎవరు పడవద్దని సూచించారు. టోబాకో, గంజాయి, తదితర మత్తు పదార్థాలకు బానిసైన వారికి వైద్య సేవల కోసం 14416 టెలీ మానస్ నెంబర్ ను సంప్రదించ వచ్చునని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారికి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో 20 బెడ్లతో రిహాబిలిటేషన్ సెంటర్ అందుబాటులో ఉందని, ఈ రిహాబిలిటేషన్ సెంటర్ ద్వారా బాధితులకు 30 రోజులపాటు ఉచిత వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్ శాఖకు చెందిన 7013036629 అనే నెంబర్ కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలు,కళాశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో కళాశాలలో నిర్వహించే యాంటీ డ్రగ్స్ కమిటీల సమావేశాలకు పోలీసులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ భారీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



### పాఠశాలలో అభివృద్ధి పనులు

# నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

వరంగల్ టౌన్, మే 29, మేజర్ న్యూస్: అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలం లోని మట్టేవాడ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, గ్రైన్ మార్కెట్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఏనుమాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్రిస్టియన్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎంపికైన 459 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఇప్పటికే అభివృద్ధి పనులు కొన్ని పాఠశాలల్లో పూర్తయినాయని, కొన్ని పాఠశాలల్లో పెయింటింగ్ డ్యూయల్ డెస్క్ లు త్వరితంగా గ్రీన్ చాక్ బోర్డులు ఏర్పాటు జరిగేలా ప్రత్యేక అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. వరంగల్ శివనగర్ లోని తెలుగుతల్లి మహిళ సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కుట్టుతున్న దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా టీ ఎల్ ఎఫ్ లు నిర్వహిస్తున్న రికార్డులను , సైజులవారిగా దుస్తుల ఆర్డర్ తీసుకున్న, ఏకరూప దుస్తులను తయారుచేసి అందించిన వివరాలను పరిశీలించారు. ఇప్పటికే మహిళ సంఘాల ద్వారా 70 శాతం ఏకరూప దుస్తులను కుట్టించి సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగిందని, జూన్ 10వ తేదీలోగా ఏకరూప దుస్తులు విద్యార్థులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు లక్ష 89 వేల 390 పాఠ్య పుస్తకాలు, 2 లక్షల 19 వేల 880 నోటు బుక్ లు ప్రభుత్వం అందాయని, వాటిని ప్రభుత్వ పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందజేయాలని డీఈవో ను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో డీఈఓ వాసంతి, మెప్మా డిఎంసి రేణుక, ఈఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, ఎం ఈ ఓ, ఎం ఎన్ ఓ, టి ఎల్ ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.





### కాకతీయ యూనివర్సిటీలో

### నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి విసి వాకాటి కరుణకు**

**వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు**



హనుమకొండ , మే 29, మేజర్ న్యూస్: కాకతీయ యూనివర్సిటీలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, బిఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి కల్లేపల్లి ప్రశాంత్ , ఎస్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ విసి వాకటి కరుణకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన పీహెచ్డీ కోర్స్ ఫీజులను వెంటనే తగ్గించాలని ,రూసా నిధులు పరిశోధన కోసం కేటాయించాలని, యూనివర్సిటీలోని అన్ని విభాగాల తరగతి గదులను డిజిటలైజేషన్ చేయాలని ,యూనివర్సిటీ భూమిని ఖబ్జా చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ విద్యార్థిని విధ్యార్థులకు కాలేజ్ నుండి హాస్టల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని , యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. యూనివర్సిటీ లైబ్రరీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు స్టాలిన్ రాజిరెడ్డి ప్రదీప్ సాయి కోబ్లర్ నవీన్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనులు**

**పకడ్బందీగా సకాలంలో పూర్తిచేయాలి**

**ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు వచ్చినందున**

**కొనుగోళ్లలో వేగం పెంచాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ మే 29, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని కొత్తబస్తీలో గల ఎంపీయూపీఎస్, ఉర్దూ మీడియం ఎంపీయూపీఎస్ పాఠశాలలు, శామీర్పేట్ లోని జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ఎల్లంల ఎంపీపీఎస్ పాఠశాల, బాణాపురం పరిధిలో గల ఎంపీపీఎస్ పాఠశాలల్లో బుధవారం విస్తృత పర్యటన చేపట్టి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోని లైట్ లు, ఫ్యాన్ ల మరమ్మతుల పనులను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తాగునీటి సంపులు, వాష్ ఏరియా ప్లాట్ ఫాం, ట్యాప్ లను తనిఖీ చేసి, పకడ్బందీగా నిర్మించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని





ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 291 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టగా, ఇప్పటికే 93 పాఠశాలల్లో మౌలిక వసతులు, సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతుల పనులను సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లేబర్ సంఖ్యను పెంచాలని, సంపులను పటిష్టంగా నిర్మించాలని తెలిపారు. అనంతరం రఘునాథపల్లి మండలంలోని ఆశ్వారావుపల్లి, వెల్ది గ్రామాల్లోని ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సేకరించిన ధాన్యం, తరలింపు, తేమ శాతం తదితర వివరాలను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 1 నుంచి రుతుపవనాలు రానున్నందున, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతోందని, ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు వచ్చినందున, మిగిలి ఉన్న ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తిచేసి, సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 195ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇప్పటికే 185 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తవ్వగా, ఇప్పటివరకు 24,559 మంది రైతుల నుంచి 1,25,163.360 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 23,413 రైతులకు రూ.256.18 కోట్లు చెల్లించడం జరిగిందని తెలిపారు. అలాగే లారీల్లో ఎప్పటికప్పుడు ధాన్యం బస్తాలను లోడ్ చేసి, మిల్లులకు వెంటనే తరలించాలని, అదే విధంగా మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ త్వరగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను వెంటవెంటనే ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. తద్వారా సకాలంలో రైతులకు చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. తనిఖీలో ఆయన వెంట డీఈఓ రాము, డీసీఎస్ఓ రోజా రాణి, డీఆర్డీఓ మొగులప్ప, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**వరద ముప్పు ప్రాంతాల పరిశీలన**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తాడ్వాయి మే 29మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఊరట్టం గ్రామ సమీపంలో ఉన్న తూముల వాగు వద్ద కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి ముంపు ప్రాంతమైన ఉరట్టం గ్రామాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని ఊరటం గ్రామ సమీపంలో ఉండే తూముల వాగు కోతకు గురి అవుతుండడంతో ఈ ప్రాంతంలో సీసీ వాల్ నిర్మించాలని వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట కరకట్ట నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ కార్యనిర్వాహక అధికారి కె నారాయణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్,తాడ్వాయి మండల డి ఈ సదయ్య, ఏ ఈ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రతిష్టను దిగ జారిస్తే సహించేది లేదు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 29, మేజర్ న్యూస్ : పోలీస్ విభాగం కీర్తి ప్రతిష్టలను దిగజార్చే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి పలు అంశాలపై అధికారులతో చర్చించడంతో పాటు, వచ్చే నెల 4వ తేదీన ఏనమాముల మార్కెట్లో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు సజావు నిర్వహించేందుకుగాను తీసుకోవాల్సిన పోలీస్ బందోబస్తుతో పాటు ఎన్నికల కోడ్ ఉల్లంఘులకు పాల్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో ముచ్చటించడంతో పాటు, చేపట్టాల్సి ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేశారు. చేసారు. జూన్ 9వ తేదిన నిర్వహించబడే గ్రూప్ పరీక్షలను సజావు నిర్వహించేందుకుగాను పోలీస్ పరంగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుకున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా స్థానిక పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు సమావేశంలో సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించే ప్రతి





పోలీస్ అధికారి నీతి నీజాయితీతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను పరిష్కరించే దిశగా అధికారులు విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగానే ప్రజలకు సరైన న్యాయం అందించడం ద్వారా పోలీస్ వ్యవస్థకు సమాజంలో పేరు ప్రతిష్టలు, గౌరవం పెరుగుతాయని తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణకై పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, రైతులకు నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని, రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూసేందుకైనా నకిలీ విత్తనాలను అరికట్టడం పోలీస్ అధికారులు మరింత శ్రమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్న ప్రజలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, మీ ఫిర్యాదు పై సరైయిన న్యాయం జరగని పక్షంలో మాత్రమే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయాలని అన్నారు. ముఖ్యంగా పోలీస్ కమిషనర్ కు ఎదైనా ఫిర్యాదు చేయాలనుకునేవారు ఫిర్యాదుదారులు 8712685070 వాట్సప్ నంబర్కు మీ ఫిర్యాదులను పోస్ట్ చేయడం ద్వారా ఫిర్యాదులపై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి తెలిపారు. అనంతరం పార్లమెంట్, ఉప ఎమ్మెల్సీ ఎన్నికలను సజావు నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రశంస పత్రాలను అందజేశారు. సమావేశంలో డిసిపిలు అబ్దుల్బారీ, రవీందర్, ఏఎస్పీ అంకిత్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్కుమార్తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.